W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక





ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-4-2025



06

## రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టం

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.



08

## పాలేరు కదం తొక్కాలే.. వరంగల్ దద్ధరిల్లాలే..!

బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్ధరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.



04

ప్రతిభావంతులపై పాక్షిక వ్యవహారమా?

కాంట్రాక్టు అధ్యాపకుల నియామకాల బాగోతం!

విజ్ఞప్తులకు స్పందించని డీఐఈవో రవిబాబు


'మహా పత్రిక' పరిశీలనలో వెలుగులోకి అర్హతల మాయా ప్రపంచం

# అర్హతలేని వారి రెగ్యులరైజేషన్!

ఖమ్మం, మహా

తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై పారదర్శకత నినాదంతో ముందడుగు వేస్తున్న తరుణంలో, ఖమ్మం జిల్లాలో చోటుచేసు కుంటున్న ఒప్పంద బోధన అధ్యాపకుల నియామకాల వ్యవహారం పలు సందేహాలకు తావిస్తోంది. అర్హతలేని అభ్యర్థులకు నియామక పత్రాలు, రోస్టర్ విధానాల ఉల్లంఘన, తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాల్లోకి ప్రవేశం అన్నీ కలగలిపి ఒక శృంఖలిత నైతిక విపత్తుగా మారాయి. విద్యావ్యవస్థ పట్ల ప్రజల నమ్మకాన్ని చెడగొట్టే ఈ అక్రమ నియామకాలు, ప్రతిభావంతుల జీవితాలను చీకటిలోకి నెట్టడం గమనార్హం. 'మహా పత్రిక' బృందం నిర్వహించిన ప్రత్యేక పరిశోధనలో వెలుగులోకి వచ్చిన ఈ విషయాలు జిల్లా విద్యాధికారుల నిర్వీర్యతను, అధికార పరంగా ఉన్న నిర్లక్ష్యాన్ని నిరూపిస్తున్నాయి.

ఒక ఎస్సీ మహిళ అభ్యర్థిని నియమించాల్సిన స్థానంలో బీసీ అభ్యర్థిని నియమించడం రోస్టర్ నిబంధనలకు స్పష్టమైన విరుద్ధం. అధికార యంత్రాంగం నిబంధనలను తుంగలో తొక్కిన ఈ ఘటనలు తీవ్ర విమర్శలకావుడే మారాయి. ఇదే కాకుండా, సంబంధిత వ్యక్తి రెగ్యులర్ బిఈడ్ పూర్తి చేశాడన్న ప్రచారం వెలువడుతోంది. నియామకాల పద్ధతిలో పారదర్శకత కరువైన తీరును ఇది బట్టబయలు చేస్తోంది.



| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | Bejjur, KNR | PHYSICS | 1 | | |
| 6 | (B) Koruta, KNR | MATHS | | 1 | |
| 7 | (G) Jagtyal | PHYSICS | | 1 | |
| 8 | (G) Karimnagar | PHYSICS | | 1 | |
| 9 | (B) Koruta, KNR | PHYSICS | | 1 | |
| 10 | (B) Adilabad | ZOOLOGY | | 1 | |
| | | VOCATIONAL | | | |
| 1 | Nayabazar KMM | CSE | 1 | | S OC |
| [illegible] | (G) Khammam | [illegible] | 1 | | |



## ఆక్రమణలో ఐటిడిఏ నిర్మాణాలు

- నిద్రావస్థలో అధికారులు
- చేతివృత్తుల కోసం స్థల సేకరణ
- దళారుల పాలైన ప్రభుత్వ ఆస్తులు

03



# వ్యవసాయ వ్యర్థాలు ఇక ఆదాయ వనరు

**గ్రామీణ తెలంగాణకు పచ్చ శక్తి పునాది**

**తుమ్మల దృష్టిలో బయోగ్యాస్ విప్లవం**

**రైతు చెత్తే రాష్ట్రానికి నూతన సంపద**

**పల్లెల్లో శుద్ధ ఇంధనానికి మార్గం**

ఖమ్మం - మహా: తెలంగాణ వ్యవసాయ రంగంలో పునరుత్పత్తి శక్తికి విస్తృత అవకాశాలు విరాజిల్లుతున్న వేళ, రాష్ట్ర ప్రభుత్వం ఒక నూతన అధ్యాయానికి తెరలేపింది. రైతుల పంటల తరువాత మిగిలే వ్యవసాయ వ్యర్థాలు .. ఇవే ఇప్పుడు ఆదాయ మార్గంగా మారనున్నాయి. పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ యువతకు ఉపాధి, రాష్ట్రానికి శుద్ధ ఇంధనం అందించే లక్ష్యంతో అర్యా పునరుత్పత్తి సంస్థ కంపెస్ట్ బయోగ్యాస్ కేంద్రాల ప్రతిపాదనతో ముందుకొచ్చింది. వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో ఈ యోజనకు రూపురేఖలు మెరుగవుతున్నాయి. మొత్తం 15 జిల్లాల్లో ఏర్పాటు కాబోయే ఈ పచ్చశక్తి కేంద్రాలు రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు బలమైన తోడ్పాటును అందించనున్నాయి.

### వ్యవసాయ వ్యర్థాల ఆధారంగా పచ్చశక్తికి పురోగతి

రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తి తర్వాత మిగిలే గడ్డిపోచ, ధాన్యపు తొక్కలు తదితర వ్యర్థాలను ఆదాయ మార్గంగా మలచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా అర్యా పునరుత్పత్తి సంస్థ కంప్రెస్డ్ బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రతిపాదనలు సమర్పించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఈ సంస్థ ప్రతినిధులు కలసి ప్రాజెక్టు వివరాలు వివరిస్తూ, అనుమతులు మంజూరైతే పద్దెనిమిది నెలల్లో ప్లాంట్ల నిర్మాణం పూర్తవుతుందని హామీ ఇచ్చారు.

### 15 జిల్లాల్లో 15 ప్లాంట్లు

మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి, వనపర్తి, మహబూబ్‌నగర్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఒక్కొక్కటిగా మొత్తం 15 ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ప్రతి కేంద్రానికి 20 ఎకరాల భూమి అవసరమవుతుందని, గడ్డిపోచ నిల్వ కోసం అదనంగా 25 ఎకరాలు అవసరమని కంపెనీ ప్రతినిధులు వివరించారు.

### తుమ్మల ఆశయాలకు ఊతమిచ్చిన అర్యా సంస్థ

రాష్ట్రాన్ని పచ్చశక్తిలో ముందుకు తీసుకెళ్లాలన్న తుమ్మల ఆశయాలకు అనుగుణంగా, ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. రైతు శ్రమ ఫలాన్ని, వ్యర్థాన్ని కూడా విలువైన వనరుగా మార్చే విధంగా ఈ యోజన విజయవంతమైతే... తెలంగాణ పునరుత్పత్తి శక్తిలో దేశానికే ఆదర్శంగా నిలవవచ్చు.

### ఉత్పత్తి సామర్థ్యం ఉపాధి అవకాశాలు

ఒక్కో కేంద్రం రోజుకు 15 టన్నుల బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉండగా, మొత్తం 225 టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కేంద్రాల ఏర్పాటుతో స్థానికంగా 3,000 మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు వివరించారు. వ్యవసాయ వ్యర్థాలను రైతుల నుండి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయడం ద్వారా, వారికి అదనపు ఆదాయ వనరులు లభించనున్నాయి.

### పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం

పల్లెల్లో గడ్డిపోచ దహనంతో కలుగుతున్న వాయు కాలుష్యాన్ని అరికట్టే మార్గంగా ఈ యోజన చర్చకు వస్తోంది. బదులుగా అవే పదార్థాలను శుద్ధ ఇంధనంగా మలిచి వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుంది. గ్రామీణ తెలంగాణ అభివృద్ధికి ఇది కీలక ఘట్టంగా మారనుందని పర్యావరణ నిపుణులు పేర్కొంటున్నారు.



# హమాలీగా మారిన మాజీ ఎమ్మెల్యే

- రజతోత్సవ సభ గులాబీ నిధుల సేకరణ
- సభకు వెళ్లేందుకు శ్రమించిన రేగా కాంతారావు

మణుగూరు, మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఈ నెల 27 న వరంగల్ జిల్లాలో జరగనున్న రజతోత్సవ సభకు భారీ ఎత్తున్న జన సమీకరణ ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈ సభకు ఆర్థిక వనరులు సమకూర్చటానికి మణుగూరులో హమాలిగా మారిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు. లారీలో వచ్చిన లోడ్ ని ఆన్లోడ్ చేసి మూటలు మోసారు. ఆయనతో పాటు బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుంది. ఈ సభ తో గులాబీ పండుగ జరుగబోతుందని , ఈ సభలో మా నాయకుడు ఏమి మాట్లాడుతారో అని దేశం మొత్తం ఎదురు చూస్తుందని.. తెలంగాణ సొంత పార్టీ, ఇంటి పార్టీ అని ప్రజల సమస్యలు తీర్చే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని అన్నారు.. పార్టీ పై ఆర్థిక భారం పడకుండా ఒక్క రోజు కూలి పని చేశామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలుకాని హామీలు ఇచ్చి అధికారం పొందారని ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీ కి బుద్ధి చెపుతారని అన్నారు.



FOLLOW: @ANNTELUGU
18-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఆక్రమణలో ఐటిడిఎ నిర్మాణాలు

## నిద్రావస్థలో అధికారులు.. చేతివృత్తుల కోసం స్థల సేకరణ

**దమ్మపేట, ఏప్రిల్17 మహా :** ప్రభుత్వ ఆస్తులను ,నిర్మాణాలను కాపాడవలసిందెవరు...? ప్రతి నెలా వేలల్లో జీతాలు పొందుతూ అధికారులు చేసే నిర్వాకాలు ఏమిటి...? స్వంత స్థలాలో నివాస గృహాలు ఉండి , అద్దెల కోసం ప్రభుత్వ భవన నిర్మాణాలను ,స్థలాలను ఆక్రమించుకుంటున్న వారిపై అధికారులు ఎందుకు ఉదాసీనతతో వ్యవహరిస్తున్నారు...? జిల్లా అధికారులకు ఈ విషయాలు చేరడం లేదా.... చేరినా కూడా మనకెందుకు అనే నిర్లక్ష్యపు ధోరణిలో జిల్లా యంత్రాంగం పనిచేస్తుందా....? వీటన్నింటికి సమాధానం ఇచ్చేవారెవరు...? ఇన్ని విషయాలు స్థానికంగా ఉన్న సామాన్య ప్రజలను నిత్యం వేధిస్తున్నాయి. విషయానికొస్తే దమ్మపేట మండల కేంద్రంలో ఒకప్పుడు కనీస జీవన మనుగడ సాగించలేని కొందరు దళారీలు ఒక వ్యవస్థగా ఏర్పడి కనిపించే ఏ ప్రభుత్వ స్థలంలో నైనా అడ్డగోలుగా నిర్మాణాలు చేయడం , ఆక్రమణలు చేయడం తరచుగా జరుగుతుంది. ఏకంగా చేతిపని వార్లకోసం గత ప్రభుత్వ పాలకులు నిర్మించిన ఐటిడిఎ భవనాలను సైతం సునాయాసనంగా ఆక్రమించారంటే....ఏ స్థాయిలో బరితెగిస్తున్నారో అధికారులు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది.ఒక సాధారణ కుటుంబానికి చెందిన మధ్యతరగతి కుటుంబీకులు ఆక్రమించుకుంటే ఈ అధికారులు వారిపై నానా విదాలుగా చర్యలు తీసుకుంటారు కదా...మరి దళారులు ఆక్రమించుకుంటే అధికారులకు కనువిప్పు కలగడం లేదా అంటూ సాధారణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

### నివాసయోగ్యులే...ఆక్రమణదారులు

వాస్తవానికి నిలువనీడలేని నిరుపేదలు నివాసం కోసం ప్రభుత్వ స్థలాలను ,నిర్మాణాలను ఆక్రమించుకుంటే ఎవరూ పెద్దగా చర్చించుకోరు. ఆక్రమణలలో ఉన్నత స్థాయి రీ మోడలింగ్ చేసి అద్దెలకు ఇచ్చి ,తద్వారా అధిక ఆదాయాన్ని మూటగట్టుకుంటున్నారు.కొందరైతే మారు బేరం పెట్టుకొని ఇతరులకు విక్రయాలు కూడా చేస్తున్న దాఖలాలైతే చాలా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



### పట్టణ నడిబొడ్డులోనే దర్జాగా..

ఘుమారుగా 1990 కాలంలో ఆనాడు వృత్తి విద్యాకోర్సులకోసం ,చేతి పనుల వారికోసం ఐటిడిఎ ఆధ్వర్యంలో స్థల సేకరణ గావించారు. ప్రస్తుతం ఉన్న పశువుల వైద్యశాల ,గిరిజన ఫిల్లింగ్ స్టేషన్ , జర్నలిస్టుల కాలనీ పరిసర ప్రాంతాలలో దాదాపుగా 15 షెడ్లను పక్కాగా నిర్మించారు. రహదారి కి అతి సమీపంలో నిర్మించి ఉన్న షెడ్లను దళారీలు దర్జాగా ఆక్రమించుకున్నారు.

### పోలీస్ స్టేషన్ ,మండల కార్యాలయాల నిర్వాహణ

గతంలో కొంతకాలం దమ్మపేట పోలీస్ స్టేషన్, యంపిడివో కార్యాలయాలు ఈ నిర్మాలలోనే రెండు మూడు సంవత్సరాల కాలం పాటు నిర్వహించారు. తదనంతరం జనాబా పెరగడం వలన పక్కా బిల్డింగ్ నిర్మాణాలు మందలపల్లి దగ్గరలో నిర్మించడంతో ఈ షెడ్లు ఖాళీ చేశారు·

### ఒకొక్కరుగా....గేమ్ చేంజర్లుగా..

ఖాళీగా ఉన్న షెడ్లలో తొలుత అతి నిరుపేదలు తలదాచుకునేవారు.తర్వాత సమయంలో కొన్ని ప్రజా సంఘాలు ,ప్రజా పార్టీలు ,దళారీలు , వ్యాపార వర్గా లు ఇలా ఒక్కరేముంది...అనేక మంది దర్జాగా ఆ క్రమించుకుంటుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు. ఒకొక్కరుగా మొదలై నేడు కదలని మహా వృక్షం లా పాతుకు పోయా రంటూ వివర్శలు వినిపిస్తున్నాయి.ఎవరికి వారే య మునా తీరులా కాకుండా మీకొకటి ,మాకొకటి అం టూ వాటాలు వేసుకొని మరీ దర్జాగా ఆక్రమణలు చేసారు..

### నిద్రావస్థలో జిల్లా యంత్రాంగం

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు చేతులు ముడుచుకు ఉండటంలో ఆంతర్యమేమిటి....? గతంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించిన షెడ్లలో ప్రైవేట్ వ్యక్తులు ఏ అధికారంతో ఆక్రమిం చుకున్నారో పరిశీలించాల్సిన అవసరం లేదా....? ప్రజా ఆస్తుల ను కాపాడేదెవరు... ? నేడు వృత్తి శిక్షణా తరగతులు లేక విద్యార్థులు బలైపోతుంటే కాపాడాల్సిన అధికారులు నిద్రావస్థలో ఉన్నారా... ? అంటూ పలు విమర్శలు గొల్లుమంటున్నాయంటే కారకులు అధికారులు కాక మరెవరు...? అంటూ స్థానికులు కొందరు ప్రశ్నిస్తున్నారు.

### మరొక అడుగు ముందుకు

కొందరు ఆక్రమణదారులైతే ఏకంగా మరొకడుగు ముందుకు వెళ్ళి ,విద్యుత్ మీటర్ల బిల్లులు ,పంచాయతీ పన్నుల రశీదులను చూపించి ఇతర సర్వేనంబర్లను ఆధారంగా చూపించి తమ పేర్లపై రిజిస్ట్రేషన్ లు కూడా చేయించుకున్నరనే ఆరోపపణలు లేకపోలేదు. ఇంత జరుగుతున్న ప్పటికి అధికారులు మాత్రం నిద్రావస్థను వీడక పోవడం , ప్రభుత్వ ఆస్తులను కాపాడాలనే కనీస ఆలోచన రాక పోవడం కడు విచారకరం.

### ఐటిడిఎ పి.వో, జిల్లా కలక్టర్ ఏమంటారో

ఇప్పటికైనా ఐటిడిఏ పి.వో లేదా జిల్లా కలక్టర్ ఈ విషయం పై స్పందించి తగు చర్యలు తీసుకుం టారో లేక మనకెందుకులే అంటూ కొట్టిపా రేస్తారో అని స్థానికులు ఎదురుచూ స్తున్నారు.

### స్థలదాతలు ఏమంటున్నారంటే..

ఆనాటి ప్రభుత్వం విద్యార్థుల కోసం ,బడుగు ల కోసం వృత్తి శిక్షణా తరగతుల శిభిరాలను ఏర్పాటు చేయడం కోసం స్థల సేకరణ చేపట్టారు. ఘుమారుగా 1990 కాలంలో ప్రజా ప్రయోజనాల కోసం తమకు ఉన్న కొద్దిగ స్థలంలో ప్రభుత్వానికి అందించడం జరిగిందన్నారు.ఆనాడు షెడ్లను నిర్మించి చేతి వృత్తిదారులకు జీవనొపాది కలిగిస్తామని హామీ ఇచ్చినందున విలువైన భూముల ను ప్రభుత్వానికి అప్పగించాల్సి వచ్చిందని అన్నారు. నేడు అవి దళారుల పాలవుతుంటే భరించడం సాధ్యం కావడం లేదన్నారు. ప్రజా సౌకర్యం కోసం ,ప్రభుత్వం కోసం అధికారులు స్వాధీనం చేసుకుంటే హర్షిస్తాం తప్ప ,దళారులకు కట్టబెడతామంటే గనుక ఎవరైతే స్థల దాతలు ఉన్నారో...(అధికారిక రికార్డు పరంగా ) వారికే తిరిగి స్వాధీనం చేయాలని అధికారులను కోరుతున్నారు.

FOLLOW: @ANNTELUGU
18-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అర్హతలేని వారి రెగ్యులరైజేషన్!

## ప్రతిభావంతులపై పాక్షిక వ్యవహారమా?

## కాంట్రాక్టు అధ్యాపకుల నియామకాల బాగోతం!

## విజ్ఞప్తులకు స్పందించని డీఐఈవో రవిబాబు

## 'మహా పత్రిక'పరిశీలనలో వెలుగులోకి అర్హతల మాయా ప్రపంచం

**ఖమ్మం - మహా:** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాలపై పారదర్శకత నినాదంతో ముందడుగు వేస్తున్న తరుణంలో, ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంటున్న ఒప్పంద బోధన అధ్యాపకుల నియామకాల వ్యవహారం పలు సందేహాలకు తావిస్తోంది. అర్హతలేని అభ్యర్థులకు నియామక పత్రాలు, రోస్టర్ విధానాల ఉల్లంఘన, తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఉద్యోగాల్లోకి ప్రవేశం %–% అన్నీ కలగలిపి ఒక శృంఖలిత నైతిక విపత్తుగా మారాయి. విద్యావ్యవస్థ పట్ల ప్రజల నమ్మకాన్ని చెడగొట్టే ఈ అక్రమ నియామకాలు, ప్రతిభావంతుల జీవితాలను చీకటిలోకి నెట్టడం గమనార్హం. 'మహా పత్రిక' బృందం నిర్వహించిన ప్రత్యేక పరిశోధనలో వెలుగులోకి వచ్చిన ఈ విషయాలు జిల్లా విద్యాధికారుల నిర్వీర్యతను, అధికార పరంగా ఉన్న నిర్లక్ష్యాన్ని నిరూపిస్తున్నాయి. ఈ కథనం ద్వారా పాఠకులకు కేవలం అంశ పరిచయం మాత్రమే కాదు, దానికి సంబంధించిన వ్యవస్థాపిత వైఫల్యం, నైతిక విఘాతం, బాధితుల అనుభూతుల సంగతులు – అన్నీ ఏకకాలంలో ఆవిష్కృతం చేయబడ్డాయి. ముఖ్యంగా విద్యా నియామక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు ఇది ఒక నిదర్శనంగా నిలుస్తుంది. ఇకనైనా ప్రభుత్వం చైతన్యంతో స్పందించకపోతే, శిక్షణతో నిండిన తరం నిరుద్యోగులుగా మిగలే ప్రమాదం తప్పదు.

### అర్హతల కాటికి నియామకాలఅర్థం పాడు!

ఖమ్మం జిల్లా విద్యా రంగంలో శిక్షణ లేని చేతులకు బోధన బాధ్యతలు అప్పగించడమే కాకుండా, రెగ్యులరైజేషన్ ప్రక్రియలోనూ తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నట్లు తాజా విశ్లేషణలలో వెల్లడైంది. ముఖ్యంగా 2011–12లో ఒప్పంద పద్ధతిలో నియమితులైన జూనియర్ కళాశాల అధ్యాపకులలో కొంతమందికి ప్రాథమిక అర్హతలే లేనని ఆరోపణలు వస్తున్నాయి. ఎంఎ కాం జనరల్ ఇన్సూరెన్స్ ఐఐఐ ఫెలోషిప్ వంటి ప్రత్యేక అర్హతలు అవసరమైన స్థానాల్లో కేవలం ఎంఎ కాం అర్హతతో ఉద్యోగం పొందినట్లు ప్రచారం సాగుతుంది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాన్ని చూపే ప్రమాదముంది.

### రోస్టర్‌ను రోడ్డున పెట్టిన నియామకాలు

ఒక ఎస్సీ మహిళ అభ్యర్థిని నియమించాల్సిన స్థానంలో బీసీ అభ్యర్థిని నియమించడం రోస్టర్ నిబంధనలకు స్పష్టమైన విరుద్ధం. అధికార యంత్రాంగం నిబంధనలను తుంగలో తొక్కిన ఈ ఘటనలు తీవ్ర విమర్శలకావుడే మారాయి. ఇదే కాకుండా, సంబంధిత వ్యక్తి రెగ్యులర్ బిఈడ్ పూర్తిచేశాడన్న ప్రచారం వెలువడుతోంది. నియామకాల పద్ధతిలో పారదర్శకత కరువైన తీరును ఇది బట్టబయలు చేస్తోంది.

### సగటు శాతం కోల్పోయినా కొనసాగుతున్న 'అర్హతలవారి' పట్టు!

2009-10లో సగటు శాతం మార్కులు సాధించకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఒప్పంద అధ్యాపకుల ఉద్యోగాలు రద్దు చేసిన ఘటన విద్యాశాఖ ఆదేశాల ప్రకారమే జరిగింది. కానీ, అదే తరహాలో హిందీ సబ్జెక్టులో తక్కువ మార్కులు వచ్చినప్పటికీ వైరా జూనియర్ కళాశాలలో ఓ అధ్యాపకురాలిని కొనసాగించడం, కొంతమందిని వెనుకా ముందూ చూసుకోకుండా కొనసాగించడంపై తీవ్ర అసంతృప్తి నెలకొంది.పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓ అధ్యాపకురాలు తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఉద్యోగం పొందినట్లు చర్చ నడుస్తోంది. ఖమ్మం జిల్లాలోని పిండిప్రోలు, నెలకొండపల్లి, వైరా, బోనకల్, ఖమ్మం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహబూబాబాద్ జిల్లా కళాశాలల్లోనూ ఇలాంటి ప్రక్షాళన అవసరమని విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

### స్పందన లేని డీఐఈవో - ప్రశ్నలు నిష్ఫలంగా!

ఈ అంశంపై జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబును 'మహా పత్రిక' ఫోన్ ద్వారా సంప్రదించగా, ఆయన స్పందించకపోవడం గమనార్హం. ఇది వ్యవస్థ మీద నమ్మకాన్ని తక్కువ చేస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రశ్నలకు సమాధానం చెప్పే బాధ్యత అధికారులది. అలాంటి స్పందన లేకపోవడం పాలనాపరమైన విఫలత. ఈ అక్రమ నియామకాలు కేవలం వ్యక్తిగత లాభాల కోసం కాకుండా, విద్యా వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపే అంశాలు. అర్హత ఉన్నవారు రోడ్డున, అర్హతలేని వారు ఉద్యోగాల్లో కొనసాగుతుండడం విద్యా ప్రమాణాలను పాడు చేస్తున్న పర్యవసానం. ఈ వ్యవహారంపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు, విద్యావేత్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇదే తరహాలో రాష్ట్రవ్యాప్తంగా ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఇప్పుడైనా అధికార యంత్రాంగానికి స్పష్టంగా కనిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది విద్య

## పాఠశాల అదనపు తరగతి గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మణుగూరు,మహా:** మండలంలోని కట్టు మల్లారం గ్రామంలో రూ, 15 లక్షల అంచనా ఖర్చుతో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించడం చాలా సంతోషకరమని ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం కొరకు వందల కోట్లు నిధులు సమకూర్చిందని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దేది విద్య మాత్రమే అని తెలియజేశారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించి మీ కుటుంబాలకి దేశానికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటి గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలియజేశారు అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క విద్య నైపుణ్యాన్ని పరిశీలించారు, అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు పలు సమస్యలను ఎమ్మెల్యేకి తెలియజేయగ తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమానికి మణుగూరు ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ నాగజ్యోతి , మధుకర్ , ప్రసాద్ రావు ,వెంకటేశ్వర్లు, ప్రభుత్వ అధికారులు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**చర్ల,మహా:** బిఆర్ఎస్ పార్టీ చర్ల మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంబించారు ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ఆదివారం సంతకు వచ్చే పేద ప్రజలకు నీళ్ల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని పార్టీ నాయకుల సహకారం తో సుమారు రూ ,25 వేల రూపాయలు ఖర్చు తో స్టీల్ ఫ్రిజ్ ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం చర్ల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని చర్ల మండలం లోని ప్రతీ గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయాలని అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ కోదండరామయ్య, పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ,పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పోలిన రామచంద్రరావు, సీతాపతి రాజు, దినసరపు భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన పంటలను కోనుగోలు చేయాలి



**కూసుమంచి , ఏప్రిల్ 17, మహా:** కూసుమంచి మండలం అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) ఆద్వర్యంలో గురువారం ప్రతినిధి బృందం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈసందర్బంగా ఎఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అకాల వర్షాలు రైతులను కుదిపేస్తున్నాయని ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్క మీద తాటిపండు పడ్డట్టు అకాల వర్షాలతో చేతికొచ్చిన పంట నిటపాలయిదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తడిసిన వరి, మొక్కజోన్న, మిర్చి పంటలను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, నష్టపోయిన వరికి 35 మెయిలు ,మొక్కజోన్న కి 25వేయిలు, మిర్చి కి50వేలు నష్టపరిహారం ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు లో అవకతవకలు జరగకుండా చూడాలని,తారంపేరుతో,తేమ పేరుతో 5నుండి10 కేజీలు కట్ చేయాలని మిల్లర్లు చూస్తూన్నారని ఇప్పటికే రైతుల నుంచి తమ దృష్టికి వచ్చిందని అన్నారు.కొనుగొలు కేంద్రాల్లో రైతుల నుంచి తమ దృష్టికి వచ్చిన విషయాలను కూసుమంచి తహాశీల్దార్ కరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈకార్యాక్రమంలో ఎఐకెఎంఎస్ రాష్ట్ర నాయకులు కలకొండ సురేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కూసుమంచి సబ్ డివిజన్ కార్యదర్శి ఐ.వెంకన్న ఎఐకెఎంఎస్ మండల అధ్యక్ష,కార్యదర్శి లు మాతంగి రామస్వామి,చెరుకుపల్లి వీరయ్య నాయకులు చేపల రామయ్య, బత్తుల ఉప్పయ్య,నిమ్మల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని త్వరతిగతిన కాటాలు వేయించాలి



**ముదిగొండ ఏప్రిల్ 17 మహా:** ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి రైతుల తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరతిగతిన కాటాలు వేయించాలని తహాశీల్దార్ కొక్కుల సునీత ఎలిజిబెత్ నిర్వాహకులకు సూచించారు.జిల్లా ఇన్చార్జి కలెక్టర్,అదనపు కలెక్టర్ శ్రీజ ఆదేశాల మేరకు,మండలపరిధిలోని గోకినేపల్లి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులతోపాటు,ధాన్యంలోని తేమను ఆమె పరిశీలించారు.గన్ని సంచుల కొరత,ఉన్నదాని ఆమె నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులు వరిధాన్యాన్ని తేమ,తాలు లేకుండా నాణ్యమైన వరిధాన్యాన్ని కేంద్రానికి తీసుకొచ్చి విక్రయించి మద్ధతు ధర పొందాలని ఆమె రైతులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు.రైతులకి నష్టం జరిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.వారి వెంట మండల వ్యవసాయ అధికారి టి వేణుయాదవ్ పలువురు రైతులు ఉన్నారు.

## ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు

# అందించడమే లక్ష్యం

- పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు 2 కిలోమీటర్ల బీటి రోడ్డు నిర్మాణం
- మావోయిస్టులు ఆదివాసీలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారు
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు





**చర్ల, మహా:** చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామం నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్ల బీటి రోడ్డును గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు.చర్ల నుండి ద్విచక్ర వాహనాల ద్వారా పూసుగుప్ప వరకు ఇప్పటి వరకు పూర్తయిన మరియు నిర్మాణంలో ఉన్న కాజ్ వే లు,కల్వర్ట్ ల పనులను పరిశీలించారు.అనంతరం పూసుగుప్ప చేరుకొని అక్కడ నుండి ఇటీవల పూర్తయిన రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును సందర్శించారు.సుమారుగా మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ లోని రాంపురం మరియు భీమారం గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు.నిషేధిత మావో యిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అతి త్వరలోనే పూసుగుప్ప,చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటళ్లను ప్రారంభిం చనున్నామని అన్నారు.అదేవిధంగా ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్య క్రమాన్నైనా ముందుండి పూర్తి చేయ డానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్బంగా కోరారు. కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చర్ల సిఐ రాజు వర్మ,ఎస్ఐ నర్సిరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ముదిగొండలో ఇంచార్జ్ కలెక్టర్ అకస్మికంగా పర్యటన



**ముదిగొండ ఏప్రిల్ 17 మహా:** జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శ్రీజ ముదిగొండలో గురువారం అకస్మికంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆమె మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను గురించి ఎంపిడిఓ శ్రీధర్ స్వామిని అడిగి తెలుసుకున్నారు.ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించాలని తహాశీల్దార్ సునీతఎలిజిబెత్కు ఆమె సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరసు సందర్శించి పర్యవేక్షిం చాలని తహాశీల్దార్ సునీతను ఆమె ఆదేశించారు.మండల ప్రజలకు అందుబాటులో ఉండి విధినిర్వాహణ సక్రమంగా నిర్వర్తించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శ్రీజ అధికారులను హెచ్చరించారు. సర్వేయర్ పి ఉమామహేష్ పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం

# భూ భారతి చట్టం

### భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం

**నేలకొండపల్లి మండల కేంద్రంలో అవగాహన సదస్సును నిర్వహించిన కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ**





**నేలకొండపల్లి, ఏప్రిల్- 17, మహా:** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. గురువారం ఇంచార్జ్ కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై అవగాహన సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా దొరుకుతుందని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ-సేవలో లాగే దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూ భారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఇంచార్జ్ కలెక్టర్ వివరిస్తూ భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడాప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుందన్నారు. పాత పోర్టల్ ధరణి నుండి క్రొత్త పోర్టల్ భూ భారతికి షిఫ్ట్ అవుతున్నందున లోటుపాట్లు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వెళ్ళడానికి పైలట్ స్టడీకి రాష్ట్రంలో 4 మండలాలు ప్రభుత్వం ఎంపిక చేసిందని, అందులో మన జిల్లాలో నేలకొండపల్లి మండలాన్ని ఎంపిక చేశారని, ఇది రాష్ట్రం తరపున పెద్ద బాధ్యతని, అందరం కలిసి నెరవేర్చాలని అన్నారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాల్లో చట్టంపై అవగాహన కార్యక్రమాలకు కార్యాచరణ చేశామన్నారు. సదస్సుకు హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ, భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడు తుందన్నారు. ధరణి చట్టంతో అనేక సమస్యలు పరిష్కారం కాక లక్షల మంది ఇబ్బందులు పడ్డారని, భూభారతి చట్టం వల్ల రైతులకు, పేదలకు ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల భూ చట్టాలు పరిశీలించి, ఎంతోమంది మేధావులు, రైతులు, అధికారుల సూచనలతో భూభారతి చట్టానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు.

### రెవెన్యూ వ్యవస్థను పటిష్టం

ప్రభుత్వం గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన గ్రామ పరిపాలన రెవెన్యూ వ్యవస్థను తిరిగి బలోపేతం చేసే విధంగా, గ్రామ పాలనా అధికారులను నియమించనున్నదని, దీని ద్వారా రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని, సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

### భూ భారతి పోర్టల్‌లో అందుబాటులో

భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత వస్తుందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్స రంలోగా దరఖాస్తు చేసుకోవాల న్నారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్‌లో అందరికి అందుబా టులో వుంటాయన్నారు.

## సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**మణుగూరు,మహా:** సీపీఐ పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య పిలుపునిచ్చారు. మండల సిపిఐ కార్యవర్గ సమావేశం కామిశెట్టి రామారావు అధ్యక్షత న గురువారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో అయోధ్య మాట్లాడుతు.... సిపిఐ పార్టీ రానున్న ఎన్నికల్లో తన సత్తా ఏంటో చూపించాలని, గ్రామ గ్రామాన సిపిఐ పార్టీ శాఖ నిర్మాణ మహాసభ ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం కృషి చేయాలని పిలుపునిచ్చారు . పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే ,ఎంపీలుగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి, సిపిఐ ఎనలేని కృషి చేసిందన్నారు. మణుగూరు మండలంలో సిపిఐ పార్టీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని గుర్తు చేశారు.వచ్చే నెలలో సిపిఐ మండల, జిల్లా మహాసభలు జరగనున్నాయని దీనికోసం ముందస్తుగా గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు., ప్రతి గ్రామంలో సిపిఐశాఖల మరియు ప్రజా సంఘాల నిర్మాణం మహాసభలు ఏర్పాటు చేయాలని, ప్రజాసంఘాల నిర్మాణంతోటే పార్టీ బలోపేతం అవుతుందని దీనికోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాలని వారు అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పోటీకి సిద్ధం కావాలని అన్నారు. సమావేశంలో సిపిఐ పార్టీ పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డిపుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ , జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్, సొందే కుటుంబరావు, కార్యవర్గ సభ్యులు గోపిశెట్టి శివయ్య,తోట రమేష్, కొత్తపల్లి సీతారాములు,జక్కుల రాజబాబు,బాడిస సతీష్,కణితి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య, పులిగల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీరన్న స్వామి చరిత్ర ప్రచారం చేయాలి



**నేలకొండపల్లి, ఏప్రిల్ 17 మహా:** మండలం లోని మోటాపురం శ్రీ వీరన్న స్వామి జాతర ను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు దేవాలయం చైర్మన్. చావా కోటయ్య పేర్కొన్నారు. గురువారం దేవాలయం వద్ద జాతర ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. అదే విధంగా జాతర ప్రచార కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎంతో చరిత్ర కలిగిన వీరన్న స్వామి జాతర ను విస్తృతంగా ప్రచారం చేసేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఈ నెల 25 నుంచి 27 వరకు జాతర అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మూడు రోజుల పాటు వివిధ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జాతర విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరి శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, పుల్లయ్య, కృష్ణమూర్తి, చావా కిరణ్కుమార్, బాగం మురళీ, బెల్లం వాసు, రామారావు, ఇంటూరి ఆశోక్, వీరశేఖర్రావు, మందుల లక్ష్మయ్య, చావా కృష్ణమూర్తి, చావా హరి, బీ.వెంకటేశ్వర్లు, రాజేష్, నంబూరి నారాయణ, పెద్దినేని నాగేశ్వరరావు, చంటి, నామవరపు శివ, చావా ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్.పి.హైస్కూలు ను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**పినపాక,మహా:** పినపాక మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పలు రికార్డ్స్ ను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి తగు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నాగరాజు శేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి కె.నాగయ్య, సిబ్బంది మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
18-4-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఖమ్మం నగరం 53వ డివిజన్లో చలివేంద్రం ప్రారంభం



**ఖమ్మం - మహా:** ఖమ్మం నగరంలోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో, 53వ డివిజన్ పరిధిలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు. గత ఐదు సంవత్సరాలుగా విజయవంతంగా చలివేంద్రాలను నిర్వహిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈ సంవత్సరం కూడా ప్రజల కోసం ఉచితంగా శీతలపానీయాలు అందించే ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమానికి 53వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పగడాల శ్రీవిద్య ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్స్ కోఆర్డినేటర్ పి. వెంకట్ , సీనియర్ టీచర్ శ్రీనివాస్ రెడ్డి , రోటరీ క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ , బి. నారాయణరావు , వెంకట్ రెడ్డి , నరసింహారావు పాల్గొన్నారు. సమాజానికి ఉపయోగపడే విధంగా వేసవిలో శీతల పానీయాలను అందించేందుకు చేసిన ఈ చర్యను స్థానికులు అభినందించారు.

## తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు ఐటిసి సహకారం



**మహా భద్రాచలం:** పుట్టుకతో వచ్చు తలసేమియా, సికిల్సెల్ ఎనిమీయా వ్యాధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఉన్నదని, ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి రక్తం 20 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఎక్కించాల్సిన అవసరం ఉంది. గిరిజనర సంక్షేమం మరియు పేద ప్రజల సౌకర్యార్థం ఐటిసి పిఎస్పిడి సంస్థ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ వ్యాధి నివారణ, నిర్ధారణ పరీక్షల కొరకు, ఐటిసి పిఎస్పిడి రూ. 5లక్షల విలువ గల 1800 కిట్లు (పరికరాలను) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రం భద్రాచలం వారికి అందించారు. వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్స్ అందించిన ఐటిసి పిఎస్పిడి యూనిట్ హెడ్ శైలేంద్రసింగ్, జనరల్ మేనేజర్ పి. శ్యామ్ కిరణ్, ప్రోగ్రాం ఆఫీసర్ డి. చెంగల్రావుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ డా. ఎస్. ఎల్. కాంతారావు, వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, వి. కామేశ్వరరావు, గోళ్ళ భూపతిరావు, పల్లంటి దేశప్ప, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాదిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణి



**మధిర, మహా:** అనారోగ్యంతో బాధ పడే వారికీ ఆదరణ, ఆప్యాయత, ప్రేమ కుటుంబంలో ఆరోగ్యం బాగా లేని వారి పట్ల చూపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బాణోత్ కళావతి బాయ్ అన్నారు. గురువారం ఉదయం మధిర గవర్న మెంట్ హాస్పిటల్ ఆరోగ్యశాఖ పరిధిలో నడుస్తున్న మధిర పీపీ యూనిట్, టీబీ యూనిట్ పనితీరు ఆకస్మికంగా విజిట్ చేసి వారి రికార్డ్స్ పరిశీలించారు. మధిర టీబీ యూనిట్ పరిధిలో విలువైన క్షయ వ్యాదికీ మందులు వాడు తున్న కొంతమందికి స్థానిక మధిర పట్నంలో సీనియర్ ఆర్ ఎమ్ పి కస్తూరి హాస్పటల్ మేనేజ్ మెంట్ డాక్టర్ బి రాజు, డాక్టర్ వీ కళ్యాణి ఎం బి బి యస్ లు ద్వారా వితరణ చేసిన పౌష్టికహార కిట్లు ఒక్కో క్కరికి ఒక నెలకు సరిపడ వెయ్యి రూపాయలు విలువ చేసే కిట్లు డీ ఎమ్ హెచ్ ఓ చేతులు మీదుగా అందించినారు. ఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయ్ మాట్లాడుతూ... ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం భగవంతునికి కానుక ఇచ్చి నట్లే అని ఆమె అన్నారు. మధిర టీబీ యూనిట్ నోడల్ ఆఫీసర్ ఎలిశెట్టి విజయ్ కుమార్, పీహెచ్ సి దెందుకురు టీబీ నోడల్ పర్సన్ లంకా కొండయ్య టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ ల్యాబ్ సూపర్ వైజర్ శివ పని తిరు ను ఆమె అభినందించినారు.

## మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్...

**ఖమ్మం క్రైమ్ - మహా:** మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు ఏడు రోజుల్లో 15 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు.

# గిరిజన మ్యూజియంకు సందర్శకులు వచ్చేలా సహకరించండి

## ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్

**మహా భద్రాచలం:** పాత తరం గిరిజనుల ఆచార వ్యవహారాలు సంస్కృతి సాంప్రదాయాలు, 150 సంవత్సరాల ముందు వారి జీవనశైలి కట్టుబాట్లు నేటి తరానికి తెలియజేసే విధంగా రూపొందించిన గిరిజన మ్యూజియంను భక్తులకు, పర్యాటకులకు తెలియజేసి, వారు మ్యూజియమును సందర్శించే విధంగా భద్రాచలం ఆటో డ్రైవర్లు సహకారం అందించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో భద్రాచలంలోని ఆటో రిక్షా యూనియన్ లీడర్లు, డ్రైవర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తులు పర్యాటకులు తప్పనిసరిగా పర్ణశాల, పాపికొండలు చూడడానికి వెళ్లడానికి మొగ్గుచూపుతారని అంతకంటే ముందు గిరిజన సాంప్రదాయాలతో నెలకొల్పిన ట్రైబల్ మ్యూజియం చూసే విధంగా భక్తులకు తెలియజేయాలని అన్నారు. ట్రైబల్ మ్యూజియంలో పాత తరం కళాఖండాలతో పాటు వారి వ్యవసాయ పద్ధతులు, గిరిజన వంటకాలు, పాతకాలపు ఇండ్లు వెదురుతో తయారుచేసిన వివిధ కల్చర్ కు సంబంధించిన బొమ్మలు, పెయింటింగ్ చిత్రాలు అన్ని మ్యూజియంలో ఏర్పాటు చేశామని అన్నారు.

అనంతరం గిరిజన మ్యూజియం నకు సంబంధించిన వాల్ పోస్టర్లు, స్టిక్కర్లు సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు తో పాటు ఐటీడీఏ యూనిట్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్లకు అందించి ఆటోరిక్షా లకు స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



### గిరిజన కల్చర్ అంతరించిపోకూడదు...

గిరిజన కల్చర్ అంతరించిపోకుండా ముందు తరానికి తెలిసే విధంగా అన్ని మౌలిక వసతులతో పాటు చిన్నపిల్లలకు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులు, పాత తరం గిరిజనులు వేటాడే విల్లంబులతో ఆర్చరీ, నేటితరం యువకులు ఇష్టంగా ఆడుకునే బాక్స్ క్రికెట్, బీచ్ వాలీబాల్ గ్రౌండ్ ఏర్పాటు చేశామని, వేరే రాష్ట్రాల నుండి వచ్చేవారు మ్యూజియంను సందర్శించి వారి కల్చర్ యొక్క సారాంశాన్ని తెలుసుకొని పాతతరం గిరిజన వంటకాలు చవి చూసి వెళ్లేలా సంబంధిత ఆటో డ్రైవర్లు గురుతర బాధ్యత తీసుకోవాలని, మ్యూజియం సందర్శించడానికి వచ్చే పర్యాటకుల వద్ద అధిక రేట్లు వసూలు చేయకుండా నామమాత్రం రేట్లు తీసుకోవాలని బి. రాహుల్ అన్నారు.

## కరకట్ట, నేషనల్ హైవే పనులు పూర్తి చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**మహా భద్రాచలం:** భద్రాచలం కూనవరం రోడ్ లో నూతన కరకట్ట పనులు, నేషనల్ హైవే పనులు త్వరగా పూర్తి చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులను కోరారు. గురువారం ఇరిగేషన్ , మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, నేషనల్ హైవే కి సంబంధించిన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పనులు ఏ దశలో ఉన్నాయో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అడిగి తెలుసుకున్నారు. కరకట్ట మరియు నేషనల్ హైవేకి సంబంధించిన ప్లానింగ్ వివరించారు. వర్షాకాలం మొదలయ్యేలోపు పనులు పూర్తి చేసి వరద నీరు ఇళ్లల్లోకి రాకుండా ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలేరు కదం తొక్కాలే.. వరంగల్ దద్దరిల్లాలే



**తిరుమలాయపాలెం, ఏప్రిల్, 17:మహా:** బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కదం తొక్కాలని.. గులాబీ సైన్యం కవాతుతో వరంగల్ దద్దరిల్లాలని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రజతోత్సవ సభకు సన్నాహకంగా గురువారం సాయంత్రం తిరుమలాయపాలెం లో పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు గాలికి వదిలి, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన కేవలం ఏడాది లోనే ప్రజల్లో భ్రమలు తొలగిపోయాయని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని తాము ఏం కోల్పోయామో ప్రజలంతా గ్రహించారని అన్నారు. రేవంత్ సర్కార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో అత్యుత్సాహం ప్రదర్శించి, అడవులను ధ్వంసం చేసి సుప్రీంకోర్టు చీవాట్లు తినాల్సి వచ్చిందన్నారు. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు అత్యుత్సాహం చూపి.. కేసులు పెట్టి నిర్బంధాలకు గురిచేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. వరంగల్ సభ తర్వాత బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించబోతోందని, సభ్యత్వ నమోదు, గ్రామస్థాయి కమిటీల నియామకం జరపబోతోందని అన్నారు. రజతోత్సవ సభను సక్సెస్ చేయడంలో పాలేరు నియోజకవర్గ పార్టీ శ్రేణులు ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రాజకీయాలకు అతీతంగా, ఎవరు వచ్చినా పనులు చేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనకు.. ప్రస్తుత కాంగ్రెస్ పాలనకు మధ్య తేడా ఏంటో ప్రజలందరికీ అర్థం అయ్యేలా చెప్పాలని కార్యకర్తలకు సూచించారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. సభలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు సూదన్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, మాజీ ఎంపీపీలు బెల్లం ఉమా, మాజీ జెడ్పీటీసీ వరప్రసాద్ పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..

**చింతకాని, ఏప్రిల్ 17(మహా):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక విద్యుత్ ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన తురక లక్ష్మయ్య కు 60 వేల రూపాయలు చెక్కును, తురక ఎంకమ్మకు 60 వేల రూపాయలు చెక్కును ,మేకల సాయిబాబాకు 25 వేల రూపాయలు చెక్కును ,తురక నాగయ్యకు 45 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులనుమండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కాంగ్రెస్ నాయకులు వెచ్చ మంగయ్య, ముత్తినేని వెంకటేశ్వరరావు, గార్లపాటి కాంతారావు, రిటైర్డ్ హెడ్మాస్టర్ అంబటి శాంతయ్య, మద్దినేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నెల్లూరు రమేష్, గురిజాల జయకుమార్, పడిశాల ప్రసాదు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.





## ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్నినెరవేర్చాలి

**కామేపల్లి, మహా:** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎన్నికల వాగ్దానం నెరవేర్చాలని, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా. వీరభద్రం,జిల్లా నాయకులు దుగ్గి. కృష్ణ అన్నారు, సిపిఎం కామేపల్లి మండల విస్తృత స్థాయి సమావేశం కామేపల్లి మండల కేంద్రంలో గురువారం సిపిఎం సీనియర్ నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలో సమగ్ర సర్వేలు చేసి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకు సిద్ధమని అన్నారు. గ్రామాలలో ఎక్కడ సమస్యలు అక్కడే పేరుకుపోయి ఉన్నాయని తక్షణమే ఆయా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం,అధికారులు స్పందించాలని అన్నారు. నేటి వరకు రైతులకు రైతు భరోసా రుణమాఫీ పూర్తి కాకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం ఎటువంటి షరతులు లేకోకుండా వెంటనే రైతు భరోసా రెండు పంటలకు ఒకే దఫా ఇవ్వాలని, బ్యాంకులలో తీసుకున్న రెండు లక్షల రూపాయలను వెంటనే మాఫీ చేసి కొత్త రుణాలు రైతులకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కామేపల్లి మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి బాధావతు శ్రీను,కిన్నెర. రామచంద్రయ్య, సకినాల శ్రీనివాసరావు, దేగల పాల్గొన్నారు.

## మధిరలో 21న మెగా జాబ్ మేళల

**మధిర, ఏప్రిల్ 17, మహా:** మధిర నియోజకవర్గ కేంద్రంలో ఈనెల 21వ తేదీన మెగా జాబ్ మేళ కార్యక్రమాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు మధిర తాసిల్దార్ రావ బండి రాంబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు 80 కంపెనీలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మధిర పట్నంలోని రెడ్డి గార్డెన్ కళ్యాణ మండపం నందు ఎంపిక జరుగుతుందన్నారు. ఈ ఎంపికలో సుమారు 5000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, డిప్లమో, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ విద్యా అర్హతలు ఉన్న వారు జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9000937805 హెల్ప్ లైన్ ను సంప్రదించాలని సూచించారు.

## ఖమ్మం మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**మధిర , మహా:** ఖమ్మం మార్కెట్ ను సందర్శించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ అధికారులు గురువారం సందర్శించారు. మధిర మార్కెట్ యార్డు ను రెగ్యులర్ చేయడానికి సాధ్యా,సాధ్యాలపై అవగాహన కొరకు రెగ్యులర్ మార్కెట్ గా ఉన్న ఖమ్మం మార్కెట్ యార్డ్ ను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి,మార్కెట్ సెక్రటరీ కె చంద్రశేఖర్,సూపర్ వైజర్ దినేష్ కుమార్ తో కలిసి పరిశీలించారు.ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు, సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు లోని మిర్చి తదితర వాణిజ్య పంటల క్రయ,విక్రయాలను అక్కడ ఉన్న రైతులు, కమిషన్ దారు, ట్రేడర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను మరియు యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పై శిక్షణ



**బోనకల్లు, ఏప్రిల్ 17, మహా:** ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం పై వ్యవసాయ అధికారులకు బోనకల్లు రైతు వేదికలో గురువారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మధిర డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర ట్రైనీ మాస్టర్ గా డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణలో వాళ్లు కు విషయాలను వివరించారు. ఈ పథకంలో కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ రైతులకు సులువుగా అందుబాటులో ఉండటాయాన్నారు.రైతు భూముల వివరాలు అన్ని ఒక దగ్గర అనుసంధానించడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. తాత్కాలికంగా ఈ నెల 22 తేదీ నుంచి ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా చేపట్టి నెల రోజుల్లో అందరి రైతులను అగ్రి స్టాక్ యాప్ ద్వారా నమోదు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ టెక్నికల్ ఏవో వ్యవసాయ పవన్ కుమార్ మండల వ్యవసాయ అధికారులు పి. వినయ్ కుమార్ ఎస్. మానస , కె. సాయి దీక్షిత్, టి. వేణు యాదవ్ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సేవల పట్ల అవగాహన కల్పించాలి



**బోనకల్లు, ఏప్రిల్ 17:మహా:** బిఎస్ఎన్ఎల్ సేవలను ప్రజల్లో అవగాహన కల్పించడానికి అడ్వైజరీ కమిటీ సభ్యులు కీలక పాత్ర పోషించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి సూచించారు. గురువారం భారత సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) రీజినల్ టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సమావేశం నల్లగొండ పానగల్ ఉన్న బీఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు, వారు మాట్లాడుతూ…బిఎస్ఎన్ఎల్ సంస్థను బలోపేతం చేసి ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు,ప్రైవేటు సంస్థలకు దీటుగా బిఎస్ఎన్ఎల్ సంస్థను అగ్రగాగాన నిలపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పాశ్యం వెంకటేశ్వర్లు,డిప్యూటీ జనరల్ మేనేజర్ గురువయ్య, అధికారులు రవి ప్రసాద్, మురళీ కుమార్ టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఎస్ కె ఇమామ్ సాహెబ్, యసా వెంకటేశ్వర్లు, అమరవాది సత్యనారాయణ రెడ్డి, పాల్గొన్నారు.

## పాటిమీదిగుంపులో ఆధ్వానంగా అంతర్గత రహదారులు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలం పాటిమీదిగుంపులో అంతర్గత రహదారులు ఆధ్వానంగా ఉండి వర్షకాలం అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు సీపీఐ(ఎం) బృందానికి విన్నవించుకున్నారు. గురువారం పాటిమీదిగుంపులో సీపీఐ(ఎం) సమస్యలపై సర్వేను నిర్వహించారు. సర్వేలో డ్రైనేజీ వ్యవస్థ లేక వీధులతో పాటు ఇండ్లు బురదమయం అవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పదకొండేళ్లుగా పక్కా ఇండ్లు, రేషన్ కార్డులు జారీ కాక పోవటంతో ఉమ్మడి కుటుంబాలలో రేకులు, తడికలు అడ్డుపెట్టుకోని కాపురాలు చేసుకుంటున్నట్లు సర్వే బృందంతో గ్రామస్తులు వాపోయారు. రేషన్ కార్డులు ఇవ్వక పోవటంతో పేదలకు సంక్షేమ ఫలాలు దరిచేర లేదు. గ్రామంలో అధికంగా గిరిజన రైతులు వారికి పోడు భూమి ఆధారం. పోడులో నీటి వసతికి బోర్లు వేయటానికి, విద్యుత్ కనెక్షన్ అటవీ అధికారుల అడ్డంకులు పెరిగాయని పోడు రైతులు వాపోయారు. మిషన్ భగీరధ నీరు రాక త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు సర్వే బృందానికి వివరించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కృషి చేస్తామని సీపీఐ(ఎం) నాయకులు హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో గ్రామస్తులు పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యురాలు సురభాక ధనమ్మ, శాఖ కార్యదర్శి సర్వయ్య, నాయకులు ధరావత్ వినోద్, ఈసం వీరస్వామి, బచ్చల వెంకన్న, కరపటి రాంబాయమ్మ, బచ్చల బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భీక్యతండ పాఠశాలలో వార్షికోత్సవ సంబరాలు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల బీక్యాతండా ప్రాధమిక పాఠశాల 27వ వార్షికోత్సవ గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో ఎంఈవో జయరాజు, భీక్యాతండా గ్రామ పెద్ద అజ్మీర బిచ్చానాయక్ కేక్ కట్ చేసి సంబురాలని జరిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో జయరాజు మాట్లాడుతూ మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నా బీక్యాతండా పిల్లల తల్లిదండ్రులు ప్రోత్సహం, ఉపాధ్యాయుల అంకితభావంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తుందన్నారు. విద్యార్థులకు విద్యాతో పాటు వివిధ అంశాలలో తర్ఫీదు ఇవ్వటం, ప్రయివేటు ధీటుగా భోధన సాగుతుండటంతో పిల్లల ప్రవేశాలు నిత్యం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శోభారాణి, ఏఏపిసి చైర్మన్ విజయ, మాజీ వైస్ సర్పంచి భూక్య రాజేష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్, సూర్యతండా పాఠశాల హెచ్ఎం పూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి బకాయి వేతనాలు చెల్లించాలి



**కారేపల్లి, మహా:** ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ల వేతన బాకాయిలు వెంటనే చెల్లించాలని ఎఫ్ఏలు గురువారం మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వీసం నర్సయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు రావటం లేదన్నారు.వేతనాలు రాక ఎఫ్ఏలు అవస్థలు పడుతున్నామన్నారు. ఉద్యోగ భద్రత కోసం ప్రభుత్వాన్ని అర్థిస్తున్నామన్నారు. ఎఫ్ఏ లను ఎన్టీటీఈ లుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం పని చేస్తున్న ఎఫ్ఏ లకు ఉద్యోగ భద్రత, పేస్కేల్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని దానిని నిలబెట్టుకోవాలని కోరారు. ఉపాధి హామీ లో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఫీల్అసిస్టెంట్లు తాటి జానకి, ఈసం భద్రం, గుగులోత్ కేవ్లా, భూక్య గణేష్, సందీప్, సాయమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయి

- ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- గెలుపు, ఓటమలు సహజం పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు మీద మొదటి ఓటు వేశా
- అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి
- పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు



**పాలేరు - మహా:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ గారు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటమలు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పార్లమెంట్ లో తెలంగాణ బిడ్డగా లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వాడినని ఆయన గుర్తు చేశారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల వేణుగోపాల్, ఉన్న బ్రహ్మయ్య, వేముల వీరయ్య గారు, మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం త్రీటౌన్‌కు చెందిన బాలుడు బెన్నీ విషాదాంతం



**ఖమ్మం - మహా:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన కూచిపూడి బెన్‌విత్ (బెన్నీ), వయస్సు 15 సంవత్సరాలు, దానవాయిగూడెం మున్నేరు చెక్‌డాం వద్ద ప్రమాదవశాత్తు జారి పడడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఈ విషాదకర ఘటన తల్లిదండ్రులు మరియు స్నేహితులతో పాటు స్థానికంగా తీవ్ర శోకాన్ని కలిగించింది. బెన్నీ పార్థివదేహానికి ఖమ్మం నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంలో స్థానిక కార్పొరేటర్ డోన్‌వాన్ సరస్వతి రవి , డివిజన్ అధ్యక్షుడు నన్నే, శ్రీను, ఈశ్వర్ తదితరులు హాజరై కుటుంబానికి మద్దతుగా నిలిచారు.

# ఈతకు వెళ్లి.. అనంతంలోకి.!

**ఖమ్మం క్రైమ్ - మహా:** పదవ తరగతి పరీక్షలు ముగించి, ఫలితాల కోసం ఎదురు చూస్తూ ఓ ప్రశాంత సమయం గడపాలనే ఆశతో ఇద్దరు బాలురు బయటికి అడుగుపెట్టారు. కుటుంబ సభ్యులకు 'క్రికెట్ ఆడటానికి వెళ్తున్నాం' అని చెప్పిన ఆ పసిపిల్లలు తిరిగిరాలేకపోయారు. మున్నేరులో నీటి అగాధంలో ఆ అమాయక ప్రాణాలు కలిసిపోయాయి. క్షణాల్లో ఓ కుటుంబం కాకుండా రెండు కుటుంబాల మీద విషాదం మబ్బుల్లా కమ్ముకుంది. చదువులు చదివి మంచి జీవితానికి తొలి అడుగులేస్తున్న వారిని మృత్యువు మధ్యలో ఆపేసింది. ఖమ్మం నగరంలోని మూడో పట్టణంలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా తీరని దుఃఖాన్ని తెచ్చింది. ఖమ్మం నగరంలోని మూడో పట్టణ ప్రాంతానికి చెందిన కూచిపూడి బెన్విత్ (14), అన్నం కిరణ్ తేజ (14) అనే ఇద్దరు మిత్రులు, ఉదయం ఇంట్లో 'క్రికెట్ ఆడటానికి వెళ్తున్నాం' అంటూ బయలుదేరారు. అయితే వారు నిజంగా వెళ్లింది క్రికెట్ మైదానానికి కాదు%ెా% మున్నేరులోని దానవాయిగూడె వైపు. స్వల్ప విశ్రాంతి కోసం ఆటపాటలు మధ్యలో ఈతకు వెళ్లిన వీరు,



నీటి లోతులను అంచనా వేయలేకపోయారు. సుమారు 18 అడుగుల లోతులో మునిగిపోయి, ప్రాణాలు కోల్పోయారు. వీరిద్దరూ ఇటీవలే పదవ తరగతి పరీక్షలు ముగించుకుని, ఫలితాల కోసం వేచి ఉన్నారు. ఆ ఖాళీ సమయాన్ని మిత్రులుగా కలిసి గడిపేందుకు బయలుదేరిన వారు జీవితాన్ని కోల్పోవడం, వారి కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. బెన్విత్ తండ్రి ఓ కార్మికుడు. కిరణ్ తేజ తండ్రి స్వతంత్ర కార్మికుడు. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఈ పిల్లలు వారి తల్లిదండ్రులకు ఒక ఆశగా ఎదిగిపోతున్నారు. కానీ, ఆ ఆశలు నీటిలో కలిసిపోయాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ భాను ప్రకాష్, అక్కడికి చేరుకుని విచారణ ప్రారంభించారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం అవి కుటుంబాలకు అప్పగించనున్నారు. మృతుల బంధువులు, స్నేహితులు, స్థానికులు ఈ వార్త విన్న వెంటనే గుండెలవిసేలా విలపించారు. "ఆకస్మికంగా మా పిల్లల్ని కోల్పోవడం బాధను మింగలేకపోతున్నాం" అంటూ తల్లిదండ్రుల రోదనలు హృదయాన్ని కలిచివేశాయి. ఈ ఘటన నేపథ్యంలో పట్టణ పరిధిలో ఉన్న మున్నేరులో తక్షణం రక్షణ చర్యలు తీసుకోవాలని, పిల్లలు, యువత నీటి ప్రదేశాల్లో ఆడేందుకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు స్థానికులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు భగవంతుడు ఓర్పు ప్రసాదించాలని ప్రజలు ప్రార్థిస్తున్నారు.

# దుప్పిమాంసం కలకలం

## గుట్టు చప్పుడు కాకుండా ఉంచేందుకు యత్నాలు

### రాజకీయ రంగు పులుముకున్న వైనం


**దమ్మపేట ,ఏప్రిల్ 17 మహా :** మండల పరిదిలోని చెన్నువారిగూడెం అటవీ ప్రాంతంలో గురువారం సాయంత్రం దుప్పి మాంసం లభ్యమైనట్లు వార్తలు కలకలం రేపాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నువారిగూడెం ఓ రైతు జీడితోటలో పట్ట పగలే దర్జాగా దుప్పి మాంసాన్ని పోగులు వేసుకొని విక్రయించే సమయంలో అటుగా వెళుతున్న కొందరికి అనుమానం వచ్చింది. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం చేరవేయడంతో హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి అధికారులు చేరుకున్నారు. గమనించిన మాంసం విక్రయదారులు అక్కడినుండి పరారయ్యారు. అంకంపాలెం ఫారెస్ట్ బీట్ కు చెందిన ప్రాంతం కావడంతో అక్కడ బీట్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్ లకు తెలిసే ఈ ఉదంతం జరుగుతుందా...? లేక ఏమైనా మామూళ్ళకు పాల్పడి ఉంటారా...? అనేది పలు అనుమానాలకు తావిస్తుంది. సంఘటనా స్థలంలో దొరికిన మాంసం ముద్దలను ,దుప్పి చర్మం ను అటవీశాఖ అధికారులు స్వాధీన పరుచుకున్నట్లు సమాచారం. ఐతే ఆ జీడితోట యజమానికి ఏదైనా సంబందం ఉందా....? ఇది వరకు కూడా అడవి జంతువుల కు ఉచ్చులు బిగించడం ,లేదా వాటిని వేటాడే వంటి కార్యకలాపాలకు ఏమైనా పాల్పడిన ఘటనలు ఏమైనా ఉన్నాయా...? అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టిన ట్లు తెలిసింది. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచాలని ప్రయత్నం చేసిన అధికారులు పూర్తిగా విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## రాజకీయ రంగు పులుముకున్నవైనం

తోట యజమాని ఆంధ్రా కు చెందిన ఓ ప్రముఖ రాజకీయ పార్టీ అభిమాని అనే అనుమానాలు హల్చల్ చేస్తుండటంతో అతని ప్రమేయం లేదని అధికారులకు నచ్చజెప్పే ప్రయత్నాలు కొన్ని రాజకీయ వర్గాల నాయకులు చేస్తుంటే ,ప్రస్తుతం ప్రతిపక్ష హెూదాలో ఉన్న మరొక పార్టీ నేతలు ఈ విషయంలో చాలా సీరియస్ గా పై అధికారుల దగ్గర పావులు కదుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం .

## రేంజర్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడం పై అనుమానాలు

ఈ విషయం మహా ప్రతినిది దృష్టికి రాగా అటవీశాఖాధికారి కరుణాకర చారి ని వివరణ కోరేందుకు కార్యాలయానికి వెళ్ళారు.అధికారి లేకపోవడంతో ఫోన్ ద్వారా వివరణ తీసుకునే ప్రయత్నం చేయగా అందుబాటులో లేక పోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.



దుప్పి మాంసం వండిన పాత్ర, దుప్పి చర్మం



అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్న మాంసం